1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 30 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 12 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 29 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 12 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-






RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు


తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 30 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 12 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 29 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 12 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-


## జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రభుత్వ ప్రతినిధి

- ప్రజాస్వామ్య పరిరక్షణకే అవిశ్వాసం
- చైర్మన్ రాజ్యసభ సమావేశాలు జరక్కుండా అడ్డుకుంటారు
- ఆయన ప్రవర్తన దేశ గౌరవానికి భంగం కలిగిస్తోంది
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తప్పనిసరై ఆయనపై అవిశ్వాస తీర్మానానికి నిర్ణయం తీసుకున్నాం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



## సోషల్ మీడియా వేధింపులపై చర్యలు తీసుకోవచ్చు

- రాష్ట్రాలకు కేంద్రం క్లారిటీ..
- సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరులను దూషించటం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు
- కేసుల విషయంలో సంబంధిత చట్టంలోని సెక్షన్ ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలకు ఉపక్రమించవచ్చు.
- వ్యక్తుల డేటా, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ 2023 కూడా అమలులో ఉంది





### చంద్రబాబు నాయకత్వంలో

## ఏపీ అభివృద్ధి

క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సింది ఐఏఎస్‌లే

కలెక్టర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోంది

అధికారులకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్..

# పాలనలో వేగం పెంచాలి

- ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు
- మనం ప్రజాసేవకులం అని గుర్తుంచుకోవాలి
- వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా
- గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**అమరావతి**

పాలనలో మరింత వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. బుధవారం సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధామ్యాలుగా ఉండాలన్నారు. ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు - మిగతా3లో


# చంద్రబాబు వచ్చాడు.. బాదుడే బాదుడు మొదలైంది

- వైసీపీలో ఉండే ప్రతి ఒక్కరికీ సోషల్‌మీడియా అకౌంట్ ఉండాలి
- వైఎస్ జగన్ కీలక సూచనలు
- ఏపీ సీఎం చంద్రబాబు అబద్ధాలు, మోసాల పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు
- ప్రతి నెలా ఒక అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- వైసీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం
- అవినీతి లేని పాలనను అందించాం.. అయినప్పటికీ ఓటమి పాలయ్యాం



**తాడేపల్లి**

అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఎప్పుడూ చూడని వ్యతిరేకత కూటమి ప్రభుత్వంపై కనిపిస్తోందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు అబద్ధాలు, మోసాల పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ప్రతి నెలా ఒక అంశాన్ని పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు వచ్చాడు.. బాదుడే బాదుడు మొదలైందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో - మిగతా3లో



### ఏపీలో ఇంటర్ పరీక్షల

## షెడ్యూల్ విడుదల

- మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు
- మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సర పరీక్షలు
- మార్చి 17 నుంచి 31 వరకు పదవ తరగతి పరీక్షలు

## హెల్మెట్లు వాడకపోవడంపై హైకోర్టు సీరియస్



- చలానా చెల్లించకుంటే వాటర్ కట్
- హెల్మెట్లు వాడకపోవడంతో మరణాలు ఎక్కువవుతున్నాయి
- గత మూడు నెలల కాలంలో 667 మంది మరణించారు
- ట్రాఫిక్ రూల్స్ అమలు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

**అమరావతి**

రాష్ట్రంలో వాహనదారులు హెల్మెట్లు వాడకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే హెల్మెట్లు ధరించకపోయిన కారణంగా గత మూడు నెలల కాలంలో 667 మంది మరణించారు. ఈ విషయం తెలుసుకున్న హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ఇలాంటి మరణాల సంఖ్య తగ్గేదని హైకోర్టు ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యల తీరుపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం అసంతృప్తి - మిగతా3లో




## రాష్ట్రంలోని 50 లక్షల మంది సమాచారమే లేదు

- ఏపీ ప్రభుత్వం ప్రకటన
- రాష్ట్రంలో 5.4 కోట్ల మంది జనాభాకు గానూ కేవలం 4.9 కోట్ల మంది వివరాలు మాత్రమే ఉన్నాయి
- గతంలో చేపట్టిన సర్వేల్లో వీరెవరూ వివరాలు ఇవ్వకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది

**అమరావతి**

ఏపీలో ఏకంగా 50 లక్షల మందికి చెందిన సమాచారం లేదని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. అమరావతిలోని ఏపీ సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ విషయాన్ని వెల్లడించింది. రాష్ట్రంలో 5.4 కోట్ల మంది జనాభాకు గానూ కేవలం 4.9 కోట్ల మంది - మిగతా3లో

# పాలనలో మరింత వేగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు%–%బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను %–% నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు. కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చుని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు. ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని




ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని దష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంతప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

**ఏపీలో కూటమి ప్రభుత్వంపై నమ్మకం తగ్గుతుంది**

ఏపీలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం తగ్గుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో కలెక్టర్, ఎస్పీలతో నిర్వహించిన సదస్సులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంత్రులు, సీఎస్ నీరబ్‌కుమార్, డీజీపీ ద్వారాకా తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం తగ్గటానికి ప్రజలకు సరైన పరిష్కారం చూపించటం లేదని అర్థం అవుతుందని అన్నారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పేటప్పుడు నిర్లక్ష్య ధోరణి ఉండకూడదదని సూచించారు. సమస్యలను మానవత్వంతో ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా వేరుచేసి పరిష్కరించాలన్నారు.

సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన ఫిర్యాదులన్నీ ఒకేచోట నమోదు చేయాలన్నారు. గడిచిన ఆరు నెలల్లో ప్రజల నుంచి 1,29, 963 ఫిర్యాదులు రాగా రెవెన్యూశాఖకు 78,700 ఫిర్యాదులు , పోలీసుశాఖకు 14,119 ఫిర్యాదులు, మున్సిపల్ శాఖకు 13,146 వచ్చాయని వెల్లడించారు. ఫిర్యాదులను 70శాతం పరిష్కరించినట్లు అన్ని విభాగాలు చెబుతున్నాయని తెలిపారు.

అటవీ భూములపై వివిధశాఖలు కలిసి చర్చించి పరిష్కారం చూపాలన్నారు. ఇంకా రాష్ట్రంలో 50 లక్షల మంది సమాచారం లేదని కలెక్టర్ల సదస్సులో ప్రభుత్వం ప్రకటించింది. 5.4 కోట్ల మంది జనాభాకు 4.9 కోట్ల మంది వివరాలే ఉన్నాయని, మిగతా 50 లక్షల మంది పౌరుల సమాచారం ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేసింది. గతంలో చేసిన సర్వేల్లో వివరాలు ఇవ్వకే ఈ పరిస్థితి వచ్చిందని , కలెక్టర్లు దృష్టి పెట్టి జనవరి 31లో వివరాలు సేకరించాలని సూచించారు.

ఇంటింటి సర్వే ద్వారా అందరి వివరాలు నమోదు చేయాలన్నారు. నేషనల్ పేమెంట్స్ సంస్థతో ప్రజల బ్యాంకు వివరాలు అనుంధానించాలని, ప్రతి ఇంటినీ జియోట్యాగింగ్‌తో అనుసంధానించి ఫొటోలు తీయాలని పేర్కొన్నారు . గ్రామాలు, హ్యాబిటేషన్ల వారీగా కుటుంబాలను మ్యాపింగ్ చేయాలని సూచించారు.

# చంద్రబాబు వచ్చాడు.. బాదుడే బాదుడు మొదలైంది

-మొదటిపేజీ తరువాయి

విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని జగన్ తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసి మన చరిత్ర మార్చామని.. బడ్జెట్ సమయంలో సంక్షేమ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. లంచాలు లేకుండా ప్రభుత్వ పథకాలు ఇచ్చే పరిస్థితులను తీసుకొచ్చామని చెప్పారు. అవినీతి లేని పాలనను అందించామని.. అయినప్పటికీ ఓటమి పాలయ్యామని చెప్పారు. దీనికి కారణమేంటని జగన్ ప్రశ్నించగా.. ఈవీఎంలే కారణమని సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు సమాధానమిచ్చారు. దీనితో పాటు చంద్రబాబు ఇచ్చిన హామీలు కూడా వైసీపీ ఓటమికి మరో కారణమని జగన్ చెప్పారు. మనం ప్రతి ఇంటికి పులావ్ పెడితే.. చంద్రబాబు బిర్యానీ పెడతానని అన్నాడని.. కానీ ఇప్పుడు పులావ్ పోయింది.. బిర్యానీ పోయిందని ఎద్దేవా చేశారు. హామీల విషయంలో జగన్ చేసినట్లుగా చంద్రబాబు కూడా నెరవేరుస్తారని ప్రజలు భావించారని అన్నారు. ఎలాంటి కారణాలు చూపకుండా.. కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. మనకు ఉన్న వ్యక్తిత్వం, విశ్వసనీయత వల్లే రేపు మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అతి మంచితనం, అతి నిజాయితీతనం.. ఈ రెండింటీ వల్ల రాజకీయాల్లో తాను ఇబ్బంది పడుతున్నట్లు చాలామంది తనకుగురించి అంటారని చెప్పారు. బహుశా ఈ రెండే రేపు వైసీపీని అధికారంలోకి తీసుకురావడంలో తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు వచ్చాడు.. బాదుడే బాదుడు మొదలైందని జగన్ ఎద్దేవా చేశారు. కరెంటు



ఛార్జీలను రూ.15వేల కోట్లకు పైగా పెంచారని.. గ్రామీణ రోడ్లపై కూడా ట్యాక్స్ వేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. చంద్రబాబు సంపద సృష్టి అంటే.. బాదుడే బాదుడు అని విమర్శించారు. రామాయపట్నం పోర్టు దశాబ్దాల కల అని.. దాన్ని కట్టింది వైసీపీ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో దాదాపు పూర్తయ్యిందని.. షిప్‌లు కూడా వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. ఐదేళ్లలో నాలుగు పోర్టులు కట్టడం మొదలైందని.. కానీ ఇప్పుడు వాటిని శనక్కాయలకు, బెల్లాలకు అమ్మేస్తున్నాడని మండిపడ్డారు. మెడికల్ కాలేజీలు, పోర్టుల రూపంలో మనం సంపద సృష్టిస్తే.. పద్ధతి ప్రకారం వాటిని అమ్మే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలకు చేసిన మంచి చెప్పుకోవడానికి చంద్రబాబు దగ్గర ఏమీ లేదని జగన్ అన్నారు. అందుకే బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. అబద్ధాలు చెప్పడం, వక్రీకరించడం, దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. దాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సోషల్‌మీడియా అకౌంట్ ఉండాలని.. అన్యాయం జరిగితే దాని ద్వారానే ప్రశ్నించాలని సూచించారు.

**అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?: జగన్**

కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నారు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారంటున్నారు... కానీ పయ్యావుల వియ్యంకుడు ఎగుమతులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయలేదు అంటూ జగన్ ఆరోపించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ ఇవాళ తాడేపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఆయన పైవ్యాఖ్యలు

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఇంటర్ మీడియట్ బోర్డు ఇంటర్ పరీక్షల తేదీల షెడ్యూల్‌ను విడుదల చేసింది. పదో తరగతి పరీక్షల తేదీలను వెల్లడించిన కొద్ది నిమిషాల్లోనే ఇంటర్ పరీక్షల తేదీలను ప్రకటించారు. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు, మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సర పరీక్షలను నిర్వహించనుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

చదువుపై దృష్టిని సారించేందుకు సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల భయంతో ఒత్తిడికి లోనుకాకుండా, ఆరోగ్యం కాపాడుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ ' ఆల్ ది బెస్ట్ 'అని ఆయన తెలిపారు.

పదవ తరగతి పరీక్షల తేదీలు ఖరారు

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల (10%ష్ఠ జుఇఖుఎ%) షెడ్యూల్‌ను మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకు పరీక్షలు జరుగుతాయని మంత్రి ప్రకటించారు. 17న ఫస్ట్ లాంగ్వేజ్,19న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లిష్, 24న మ్యాథ్స్, 26న ఫిజిక్స్,28న బయోలజీ, 31న సోషల్ పరీక్షలు జరగనున్నాయని వివరించారు.

కాగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ వంద రోజుల ప్రణాళికను విడుదల చేసి పాఠశాలలకు పంపించింది. దీని ప్రకారం ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరు సెషన్లలో విద్యార్థులకు తరగతులను నిర్వహించనున్నారు. ఈనెల1 నుంచి ప్రారంభమైన ప్రత్యేక తరగతులు మార్చి 10వరకు కొనసాగుతాయని అధికారులు వివరించారు.

## కూటమి ప్రభుత్వం ఆరు నెలల విజయాలపై కరపత్రం విడుదల

**అమరావతి, డిసెంబర్ 11:** ఏపీ ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి కూటమి ప్రభుత్వం విజయం సాధించి అధికారాన్ని చేతబట్టింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏపీ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూసుకెళ్తున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారు. పెన్షన్ల పెంపు, దీపం పథకాన్ని ఇప్పటికే అమలు అయ్యాయి. అలాగే మరిన్ని పథకాలను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ సన్నాహాలు చేస్తోంది. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలను పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆరు నెలల విజయాలను టీడీపీ నేతలు మీడియాకు వివరించారు. ఆరు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన టాప్ 20 కార్యక్రమాల వివరాల కరపత్రికను బుధవారం టీడీపీ నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తొండపూజ దశరథ జనార్ధన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయ్యి ఆరు నెలలు పూర్తయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు వైసీపీ పాలనలో స్వేచ్ఛ స్వతంత్రాలను పోగొట్టుకున్నారని.. గడిచిన ఐదేళ్లలో ప్రజల ఆస్తులకు మానప్రాణాలకు కూడా భద్రత లేదన్నారు. ప్రజల ఆస్తులను బహిరంగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఆరు నెలల నుంచి ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాలను అనుభవిస్తున్నారని తెలిపారు. గడిచిన ఆరు నెలల్లో ప్రజలు తమ సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వానికి చెప్పుకుంటున్నారన్నారు. రాబోయే ఐదేళ్లలో 1,60,000 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో ఇవ్వబోతున్నామని వెల్లడించారు. సంక్షేమ విషయంలో వైసీపీ ప్రభుత్వానికి టీడీపీకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు.

**అబద్ధాలు.. జగన్ కవల పిల్లలు: వర్ల**

ఆరు నెలల కాలంలో టీడీపీ టాప్ 20 కార్యక్రమాలను వివరించిన ఆ పార్టీ నేత వర్ల రామయ్య వివరించారు. ఆరు నెలల్లో జరిగిన కూటమి పరిపాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఏనాడు కేంద్రం దృష్టికి తీసుకురాలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ఎక్కడా సంక్షేమానికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని తెలిపారు. అబద్ధాలు.. జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ కవల పిల్లలాంటివారని విమర్శించారు. అన్ని వర్గాల ఆకాంక్షలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి



**అమరావతి :** చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రాష్ట్రానికి గూగుల్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. మూలాలనే పెకలించేసింది. భారీగా అవకతవకలకు పాల్పడింది. ప్రజలు మనపై బహత్తర బాధ్యత పెట్టారు. మేము పాలసీలు మాత్రమే తీసుకురాగలం. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సింది ఐఏఎస్ లే. గత ప్రభుత్వంలో రెవెన్యూ సిబ్బందితో సినిమా టికెట్లు విక్రయం మొదలు.. ఎన్నో పనులు చేయించారు. ఇంతమంది ఐఏఎస్ లు ఉండీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు ఇచ్చింది. నేడు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఇంతటి సంక్షోభంలోనూ సమర్థ పాలన అందించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమైంది. రాళ్లు, రప్పలున్న ప్రదేశంలో చంద్రబాబు సైబరాబాద్ లాంటి నగరాన్ని సష్టించారు . ఆయన నాయకత్వంలో పనిచేయడం మన అదష్టం. మీ అందరి సహకారంతో ప్రజా పాలన అందించాలని మేము కోరుకుంటున్నాం. కాకినాడ పోర్టు నుంచి మూడు చెక్ పోస్టులు పెట్టినా బియ్యం అక్రమ రవాణ ఆగడం లేదు. సముద్ర మార్గం ద్వారా పాకిస్తాన్ నుండి వచ్చిన ఉగ్రవాదుల వలన 300 మంది ప్రాణాలు పోయాయి. మంత్రి మనోహర్ తనిఖీలకు వెళితే సహకరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా? పాలన అంటే ఏపీలో లాగా ఉండాలని దేశమంతా అనుకోవాలి. అందుకు ఐఏఎస్ లే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలోని 50 లక్షల మంది సమాచారమే లేదు..

-మొదటిపేజీ తరువాయి

వివరాలు మాత్రమే ఉన్నాయని తెలిపింది. మిగతా 50 లక్షల మంది ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద లేదని పేర్కొంది. పురపాలక, రెవెన్యూ, విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన వివిధ శాఖల్లో ఈ 50 లక్షల మంది సమాచారమే లేదని ఏపీ ప్రభుత్వం తెలిపింది. గతంలో చేపట్టిన సర్వేల్లో వీరెవరూ వివరాలు ఇవ్వకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పేర్కొంది. గ్రామ వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి, కలెక్టర్లు ఈ విషయంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. జనవరి 31వ తేదీలోగా వారి వివరాలను సేకరించాలని ఆదేశించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో రాష్ట్రంలోని పౌరుల బ్యాంకు వివరాలను అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ ద్వారా అనుసంధానించడంతో పాటు ఫొటోలు కూడా తీయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. గ్రామాలు, హ్యాబిటేషన్ల వారీగా కుటుంబాల మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని తెలిపారు. విధ్వంసం తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతుందని అన్నారు. నాశనం జరిగాక దాన్ని తిరిగి నిర్మించినప్పుడు హార్క్‌వర్క్ అవసరం అవుతుందని చెప్పారు. అయితే హార్డ్‌వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని సూచించారు.

## హెల్మెట్లు వాడకపోవడంపై హైకోర్టు సీరియస్..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేసింది. ట్రాఫిక్ రూల్స్ అమలు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించింది.



**చలానా చెల్లించకుంటే వాటర్ బంద్?**

హెల్మెట్లు వాడకపోవడంతో ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని హైకోర్టు న్యాయవాది తాండవ యోగేష్ వేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన నేపథ్యంలో ఈ మేరకు హైకోర్టు తెలిపింది. ట్రాఫిక్ నిబంధనలు అనుసరించకుంటే కఠిన చర్యలు తీసుకుంటారనే భయం ప్రజల్లో కలగాలని ఈ సందర్భంగా గుర్తు చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారికి చలానాలు వేసి చేతులు దులుపుకోకుండా, కఠినంగా రూల్స్ అమలు చేయాలని హైకోర్టు పోలీసులకు సూచించింది. చలానాలను చెల్లించని వారి ఇళ్లకు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసేలా చర్యలు కూడా తీసుకోవాలని హైకోర్టు అభిప్రాయపడింది. అంతేకాదు చలానాలు చెల్లించని వారి వాహనాలను సీజ్ చేసే విధంగా చట్ట నిబంధనలు ఉన్నాయని హైకోర్టు గుర్తుచేసింది.

**హైదరాబాద్‌లో మాత్రం**

ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ట్రాఫిక్ పోలీసుల ఖాళీల భర్తీకి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. హైదరాబాద్ వెళ్లే వారు తెలంగాణా సరిహద్దుకు వెళ్లగానే సీటు బెల్టు పెట్టుకుంటున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. దీన్ని బట్టి రాష్ట్రంలో ట్రాఫిక్ రూల్స్ ఎలా అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని తెలిపింది. హైదరాబాద్‌లో బ్లాక్ ఫిల్మ్ ఉన్న కారు దాదాపు ఎక్కడా కనిపించదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతోపాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ రూల్స్ కూడా కఠినంగా అమలు చేస్తున్నారని హైకోర్టు ప్రస్తావించింది.

**పోలీసులపై ఆగ్రహం**

ఏపీలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయకపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో వచ్చే విచారణకు కోర్టు ముందు హాజరు కావాలని ట్రాఫిక్ ఐజీని హైకోర్టు ఆదేశించింది. దీంతోపాటు రవాణాశాఖ కమీషనర్‌ను కూడా వ్యాజ్యంలో ప్రతివాదిగా చేర్చాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కేసు తదుపరి విచారణ ఈనెల 18న జరగనుంది. గతంలో కూడా హైకోర్టు పలు మార్లు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచనలు జారీ చేసింది. అయినా కూడా రూల్స్ కఠినంగా పోలీసులు అమలు చేయకపోవడంతో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.



## ధనుర్మాస వ్రతం పత్రిక ఆవిష్కరించిన మాజీ మంత్రి శిద్దా

5

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నో సీక్రేట్ ...అంతా ఓపెన్





**బ్లాకులో మద్యం అమ్మేందుకు స్పెషల్ టీం ఏర్పాటు**

**వివిధ విభాగాలు కేటాయింపు**

**ఎనీ బ్రాండ్, ఎనీ సెంటర్**

**క్వార్టర్‌కు రూ.50ల అదనం**

**నిబంధనలు బేఖాతరు**

**మద్యం షాపుల వద్దే బడ్డి బంకుల ఏర్పాటు**

**నో పోలీస్ ..నో ఎక్సైజ్**

**ఇదేమి ప్రభుత్వం అంటున్న ప్రజానీకం**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 11)**

కూటమి ప్రభుత్వం పక్కా పగడ్బందిగా నూతన మద్యం పాలసిని అమలు చేస్తూ లాటరీ పద్ధతిలో మద్యం షాపులను ఏర్పాటుచేసిన, యర్రగొండపాలెం నియోజకవర్గ మద్యం షాపుల నిర్వహణ మాత్రం ప్రభుత్వ నిబంధనలను వెక్కిరిస్తున్నాయి. అసలు మద్యం షాపులు దక్కించుకున్న లాటరీదారులు, అయిదు షాపులను సిండికెట్ గా చేసి, కూటమి ప్రభుత్వానికి ధీటుగా నూతన మద్యం పాలసిని యర్రగోండపాలెం నియోజకవర్గంలో అమలు చేయడం ప్రభుత్వానికే చెంపపట్టుగా మారింది. అయిదు నుండి ..పది గంటల వరకు ఓపన్ బ్లాక్ మార్కెట్ వైసిపి ప్రభుత్వం మారిన గత ప్రభుత్వ దందాకు అలవాటు పడిన ఒకే కులానికి చెందిన మద్యం బ్రోకర్లు కొత్త అవతారం ఎత్తారు.సుర్యుడి ఉదయించక ముందే మద్యం లూజ్ వ్యాపారాన్ని చేసే మధ్యం బ్రోకర్లు తమ వ్యాపారాలను కొనసాగించడం విశేషం.మాదే ప్రభుత్వం అంటు విర్రవీగూతు బహిరంగంగా మద్యం విక్రయాలను విక్రయిస్తున్నావారిపై చర్యలు తీసుకునేందుకు..నో పోలీస్..నో ఎక్సైజ్...తాగిబైకు నడిపేవాడి నోటికి పీకలు పెట్టే పోలీసులు, తెల్లవారుజామునే బ్లాకులో మద్యం అమ్మే వారి జోలికి పోకపోవడం పై లాలూచి వ్యవహారం ఉందనే విషయం బయటపడుతుంది. బహిరంగంగా బెల్టు షాపులను పట్టణంలోని నిర్వహిస్తుంటే చర్యలు తీసుకోకపోవడంలో ఏ మతలుబు ఉందోనన్న విషయం తేటతెల్లం అవుతుంది. యర్రగొండపాలెం పట్టణంలో జరుగుతున్న మద్యం మాఫియా ముందు కూటమి ప్రభుత్వ కుహాన ప్రకటనలు పనిచేయవని విమర్శలు వినపడుతున్నాయి. కూటమి ప్రభుత్వ నోట మద్యం పాలసి మోసపూరితమని, నిబద్ధత ఉంటే అక్రమ మద్యం వ్యాపారాన్ని కట్టడి చేయాలని లేకుంటే సారాబాట పట్టక తప్పదనే విమర్శలు వినపడుతున్నాయి.

**అబ్బ ఛా పోలీసులకు తెలియదు.**

అక్రమ మద్యం, రెస్టారెంట్లలో మద్యం సేవనం పై ఉక్కుపాదం మొపే పోలీసులు కూడా చూసిచూడనట్లు వ్యవహరించండం, యథేచ్ఛగా మద్యం షాపులవద్ద కాలర్ ఎగురవేసి మధ్యం సేవిస్తున్నా దృష్యం చూస్తుంటే..ఏ బిడ్డా ఇది మా అడ్డ అనేలా ఉంది. అసలు అటవిక సమాజాన్ని తలపించేలే మధ్యం షాపుల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నా తీరు కట్టడిచేసే వ్యవస్ధలకు సిగ్గుచేటుగా మారింది.

**రోజుకు వెయ్యి కట్టాల్సిందే..**

సూర్యుడు ఉదయించక ముందు నుంచి పట్టణంలోని నాలుగు దిక్కుల్లో మద్యం బ్లాకులో అమ్మడానికి స్పెషల్ టీంను మద్యం వ్యాపారులు నియమించడం ప్రత్యేకం. జిల్లాలోని అధికార యంత్రాంగ పనితీరుకన్న మిన్నగా, స్పెషల్ స్క్వాడ్‌ను మరపించేలా, పట్టణంలో ఎనీ టైం మద్యం అమ్మే ఏజెంట్లు రోజుకు వెయ్యి రుపాయలు మద్యం షాపుల సిండికేట్లకు చెల్లించేలా ప్రణాళిక రూపొందించారు. యర్రగొండపాలెం మద్యం మాఫియా ప్రణాళిక రాష్ట్ర అబ్కారి శాఖకు తెలిస్తే రాష్ట్ర ఖజానా నిండుగా నిండుకుంటది.

**కూటమి ప్రభుత్వంలో ..కొత్త పుంతలు**

ప్రభుత్వాలు మారుతున్న అక్రమ మద్యం వ్యాపారుల ఆర్థిక లావాదేవిల వ్యవహారం మాత్రం కొత్తపుంతలు త్రొక్కుతుంది. యర్రగొండపాలెంలోని మద్యం వ్యాపారులు అధికారపార్టీ పచ్చబిల్లను చూపించి, అధికారమంత్రంతో మూడు క్వార్టర్లు..ఆరు బీర్లుగా అక్రమ దందాకు తెరలేపారు. పట్టణంలో జరుగుతున్న విచ్చలవిడి మద్యం వ్యాపారం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చి మహిళ లోకం తిరుగుబాటు చేసేలా ఉండటం చర్చనీయాంశనీయం.



## అరుణాచలంలో కార్తీక దీపం దర్శనానికి వెళ్లే సూచనలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**

ఈ నెల 13న తమిళనాడులోని తిరువణ్ణామలై లోని శ్రీ అరుణాచలేశ్వర దేవాలయంలో నిర్వహించబడుతున్న కార్తీక మహా దీపం ఉత్సవంలో మహాదీపాన్ని దర్శించుకొనుటకు తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో ప్రజలు వెళ్తున్న నేపథ్యంలో ఏపీ నుండి తిరువణ్ణామలై వైపు వెళ్లే భక్తుల తరలింపును సులభతరం చేయడానికి తమిళనాడు గవర్నమెంట్ వివరణాత్మక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ప్రజలకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కేటాయించిన ప్రాంతాల్లోని తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు చేశారన్నారు. తిరుపతి, చిత్తూరు రూట్ల నుంచి వెల్లూరు రోడ్డు మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే ఏపీఆర్‌టీసీ బస్సుల కోసం తిరువణ్ణామలై బైపాస్ రోడ్డు వద్ద దీపం నగర్ జంక్షన్ సమీపంలో తాయ్ ముగాంబిక నగర్ ఏకేఎస్‌నగర్ వద్ద 2 ప్రత్యేక తాత్కాలిక బస్ స్టాండ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.

**కార్ పార్కింగ్‌లు :** తిరుపతి-చిత్తూరు మార్గాల నుంచి వెల్లూరు రోడ్డు మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే కార్లు కోసం వేలూరు రోడ్డులోనే 13 కార్ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 2.12.2024 ఉదయం 07.00 గంటల నుండి వెంగిక్కల్ థెంద్రాల్ నగర్ దాటి తిరువణ్ణామలై పట్టణంలోకి ఎటువంటి కార్లకు అనుమతి లేదని ఈ విషయాన్ని భక్తులు గమించాలని సూచించారు.ఈ బస్ స్టాండ్‌లు , కార్ పార్కింగ్‌లకు మార్గనిర్దేశం కోసం భక్తులు తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నెం. 9363622330లికి “హెలో” అని వాట్సప్ సందేశాన్ని పంపితే అక్కడికి చేరుకొనుటకు మీ మొబైల్ కు గుగుల్‌మాప్ లింక్ ద్వారా మార్గదర్శకత్వం అందించబడుతుంది. భక్తులు ఈ తాత్కాలిక బస్టాండ్‌లు , కార్ పార్కింగ్ ప్రాంతాల నుండి తిరువణ్ణామలై టౌన్ వరకు వెళ్ళుటకు ఉచిత, ప్రైవేట్, ప్రభుత్వ షటిల్ బస్సులు క్రమ వ్యవధిలో నడపబడతాయని తెలిపారు.

**భక్తుల పాటించాల్సిన మార్గదర్శకాలు:** భక్తులు తమ వాహనాలను రోడ్డు పక్కన పార్క్ చేయరాదు. నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలి. భక్తులు క్యూ విధానాన్ని అనుసరించి ఆలయ అధికారులకు సహకరించాలి. భక్తులు 4 దేవాలయాల గోపురాల ముందు, (గిరి ప్రదక్షణ) గిరివలం మార్గంలో ఎక్కడా కర్పూరం వెలిగించడం చేయరాదు. భక్తులు తమ మొబైల్ ఫోన్లు, ఆభరణాలు , విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. అపరిచితులకు ఇవ్వరాదు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే, వెంటనే (గిరి ప్రదక్షణ) గిరివాలం మార్గంలో అందుబాటులో ఉన్న పోలీసులకు తెలియ చేయాలి. ఏదైనా సహాయం కొరకు భక్తులు ‘మే ఐ హెల్ప్‌యూ బూత్’ సమీపంలోని పోలీసులను సంప్రదించవచ్చు. 12.12.2024 ఉదయం 7 గంటల నుండి 15.12.2024 సాయంత్రం 6 గంటల వరకు తిరువణ్ణామలై టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నంబర్ 04175-222303, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయ నెంబర్:9498100431, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్:9159616263, లేదా అత్యవసర డయల్ 100 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చు. (గిరి ప్రదక్షణ) గిరివాలం మార్గంలో ఉన్న నీటి వనరులలోకి భక్తులు వెళ్లరాదు. భక్తులు తమ పాదరక్షలను నాలుగు గోపురాల దగ్గర లేదా(గిరి ప్రదక్షణ) గిరివాళం మార్గంలో ఎక్కడా ఉంచరాదు.

పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలు వద్ద ఉంచాలి. గిరివాలం మార్గంలో తాత్కాలిక దుకాణాలు లేదా తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయడం,గ్యాస్ సిలిండర్లను ఉపయోగించి వంట చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అనుమతి లేకుండా అటవీ ప్రాంతాల్లోకి ప్రవేశించడం లేదా కొండ ఎక్కడానికి ప్రయత్నించడం నేరం. అటువంటి వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సమీపంలోని వైద్య శిబిరాల నుండి వైద్య సహాయం పొందవచ్చు. ఈ మహా దీపోత్సవనికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు పై సూచనలు, సలహాలను పాటిస్తూ తిరువణ్ణామలై జిల్లా పోలీస్ అధికారులకు సహాయ, సహకారాలను అందించాలని ఆయన కోరారు.

## ఆర్మీ జవాన్ వీరమరణం శోకసంద్రంలో కుటుంబ సభ్యులు






**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 11)**

కంభం మండలం రావిపాడుకి చెందిన వరికుంట్ల సుబ్బయ్య ఆర్మీ జవాన్ జమ్మూకాశ్మీర్‌లో నియంత్రణ రేఖ వద్ద విధులు నిర్వర్తిస్తూ ఉండగా ఉగ్రవాదులు పెట్టిన మందుపాతరను గమనించి తోటి ఉద్యోగులు 30 మందిని అప్రమత్తం చేసి తప్పించుకునే ప్రయత్నంలో అనుకోకుండా మందు పాతరపై కాలు మోపి ఆర్మీ జవాన్ వరికుంట్ల సుబ్బయ్య వీరమరణం చెందాడు. వెంటనే ఆర్మీ అధికారులు వరికుంట్ల సుబ్బయ్య ఇంటికి సమాచారం ఇవ్వడంతో రావిపాడు గ్రామస్తులు మొత్తం శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా అనేకసార్లు నియంత్రణ రేఖ వద్ద ఉగ్రవాదులు మందు పాత్రలు పెట్టినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. వరికుంట్ల సుబ్బయ్య తండ్రి వరికుంట్ల వెంకటసుబ్బయ్య కొద్దిరోజులు క్రితం చనిపోగా తల్లి గాలమ్మ ఇంటి వద్దనే ఉంటుంది. భర్త చనిపోయిన బాధలో ఉన్న గాలమ్మ కుమారుడి మరణవార్త విని ఆ తల్లి పడే బాధను చూసిన స్థానిక ప్రజలు తల్లడిల్లిపోయారు. కుమారుడి ఫోటో ఒడిలో పెట్టుకుని రోధిస్తున్న తల్లి గాలెమ్మను గ్రామస్తులు ఓదార్చే ప్రయత్నం చేసారు. ఆర్మీ జవాన్ వరికుంట్ల సుబ్బయ్యకు భార్య లీల, ఒక కుమార్తె, ఒక కుమారుడు సంతానం ఉన్నారు. భార్య లీల అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం నార్పాల గ్రామం. మృతుడు సుబ్బయ్య అంత్యక్రియలు నార్పాలలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ధనుర్మాస వ్రతం పత్రిక ఆవిష్కరించిన మాజీ మంత్రి శిద్దా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**


శ్రీ హరిహర క్షేత్రం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాస వ్రతం జరుగు పత్రికను బుధవారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి చీమకుర్తిలోని వారి స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర స్వామివారి ఆలయ అర్చకులు టి వెంకట హరి కుమారాచార్యులు, సుబ్రమణ్యం శర్మ, పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిశంబర్ 11)**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ ఆఫీస్ నందు పీసీపల్లి జడ్పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలకు అండగా ఉండాలని ఆయన సూచించారు.




## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు సమస్యలు వివరించిన ఇంచార్జి కృష్ణారావు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 11)**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని కొలుకుల గ్రామానికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు బుధవారం మర్యాద పూర్వంగా కలిశారు. అనంతరం అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. అలాగే ముంపు గ్రామాల రైతులకు ఆర్ ఆర్ ప్యాకేజీ నిధులను అందించాలని, రాయవరం సమీపంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలకు కేంద్ర నిధులు విడుదల చేయించి మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా ప్రకటిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో వెనకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశాన్ని జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జివి రెడ్డి, మార్కాపురం పట్టణ బిజెపి నాయకులు ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మంచి వైద్యాన్ని అందించి ప్రజలు మన్ననలు పొందాలి

### మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**

15వ డివిజన్ రామ్ నగర్ నాలుగో లైన్ లో మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, వివిధ విభాగాలను ముఖ్య అతిథులు చేత ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ హస్పటల్‌కి వచ్చిన ప్రజలకు మంచి వైద్యాన్ని అందించి ప్రజలు మన్ననలు పొందాలని, హాస్పటల్లోని వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. ఎన్ విజయ్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ కే. శ్రీధర్ బాబు, డాక్టర్ కే. రవళి, డాక్టర్ పి శ్రీనాథ్, డాక్టర్ కె. జోష్ణ, సిపిఐ, సిపిఎం నాయకులు, జనసేన నాయకురాలు రాయపాటి అరుణ, టిడిపి నాయకులు బండారు మదన్, నగరంలోని వివిధ హాస్పటల్లో డాక్టర్లు పాల్గొన్నారు.





## వే బ్రిడ్జిని ప్రారంభించిన శాసనాల, వక్కలగడ్డ





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 11)**

పట్టణంలోని బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి చెన్న కేశవ వే బ్రిడ్జిని బుధవారం టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీర బ్రహ్మం, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ సెక్రెటరీ కనిగిరి బాల వెంకటరమణ,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులకు శ్రీ లక్ష్మి చెన్న కేశవ వే బ్రిడ్జి ఓనర్ ఆకుల ఆంజనేయులు స్వాగతం పలికారు.



## బెల్ట్ షాపు పై దాడులు నిర్వహించిన కంభం ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

### – 8 క్వార్టర్ బాటిళ్లు సీజ్ – ఒకరు అరెస్టు

**(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 11)**

అర్ధవీడు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అల్లూరమ్మ ( పాపినేని పల్లి గ్రామం) అనే మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 8 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### జరిమానా విధించిన ఒంగోలు పీడీజే కోర్ట్

### నిందితుడికి శిక్ష పడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**

మహిళను హత్య చేసిన కేసులో నాగులూరి యాకోబు కు జీవిత ఖైదు విధిస్తూ పీడీజే కోర్టు న్యాయమూర్తి ఏ భారతి బుధవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే చీమకుర్తి మండలం, గాడిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన నాగులూరి యాకోబు చీమకుర్తికి చెందిన మద్యాన్నపు లక్ష్మితో సన్నిహితంగా ఉంటూ మద్యం సేవించి తరచూ ఆమెతో గొడవపడుతూ ఉండేవాడు. 22.02.2020 రాత్రి ఆమె పై అనుమానంతో ఆమె తలపై కర్రతో కొట్టడంతో తలకు రక్తగాయమై మృతిచెందిన ఘటనపై చీమకుర్తి పిఎస్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి ఒంగోలు రూరల్ సీఐ పి సుబ్బారావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ వసుంధర ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారం హాజరు పరుస్తూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ చేసి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడు పై నేరనిరూపణ చేశారు. దీంతో బుధవారం న్యాయమూర్తి ముద్దాయికి జీవిత ఖైదు విధించడంతో పాటు రూ.5 వేలు జరిమానా విధించారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఒంగోలు రూరల్ సీఐ పి సుబ్బారావు, చీమకుర్తి ఏ ఎస్ఐ ఎం వీరాస్వామి, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ వి రాఘవరావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మీడియా పై దాడి చేసిన మోహన్‌బాబుని అరెస్టు చేయాలి

### కొత్తమాసు శ్రీరామమూర్తి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 11)**

మీడియా ప్రతినిధులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన సినీ నటుడు మంచు మోహన్ బాబును అరెస్టు చేయాలని మాచర్ల నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీ రామమూర్తి బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే మాచర్ల నియోజక వర్గ అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ మోహన్ బాబు కుటుంబంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న సంఘటనలను సమాజానికి తెలియజేయవలసిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు. సెలబ్రిటీల విషయంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ఆసక్తి ప్రజల్లో ఉంటుందన్నారు. అందులో భాగంగానే విధులు నిర్వర్తించడానికి వెళ్లిన టీవీ9 ప్రతినిధి పై మోహన్ బాబు విచక్షణారహితంగా దాడికి పాల్పడడం అమానుషమని దాన్ని తీవ్రంగా ఖండించారు. దాడి దృశ్యాలు చూస్తుంటే మోహన్ బాబు విచక్షణ కోల్పోయి మీడియా ప్రతినిధి పట్ల ఎంత దారుణంగా వ్యవహరించారో స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. వాటిని పరిగణలోకి తీసుకొని తక్షణమే మోహన్ బాబు ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి మాచర్ల బస్టాండ్ నుండి సాగర్ రింగ్ రోడ్డు వరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ లో నియోజకవర్గం లోని సీనియర్ రిపోర్టర్లు, మాచర్ల టౌన్ రిపోర్టర్ లు, రూరల్ రిపోర్టర్ లు, మండలాలకు చెందిన రిపోర్టర్‌లు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మృతి పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**

జమ్మూలో ల్యాండ్ మైన్ పేలి ప్రాణాలు కోల్పోయిన ప్రకాశం జిల్లాకు చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య ,ఆర్మీ జవాన్ వెంకట సుబ్బయ్య మృతి బాధాకరమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. 30 మంది తోటి జవానుల ప్రాణాలు కాపాడి సుబ్బయ్య వీరమరణం పొందారన్నారు. తనను తాను త్యాగం చేసుకుని తోటి జవానుల కాపాడిన తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సుబ్బయ్య పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోంది. సుబ్బయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ,సుబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నామని ఎమ్మెల్యే దామచర్ల అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర వైద్యరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిశంబర్ 11)
రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో కొడుకుల గ్రామంలో శ్రీ హరిహర సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేయనున్న భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి యాక్కలి రాఘవులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నిరుద్యోగులు యువతీ, యువకులు స్వయం సహాయక చేతివృత్తులు గల వారికి ఈ యొక్క బిల్డింగ్ నిర్మాణం జరుగుతుందన్నారు. కావున గ్రామంలో ఉన్న యువతీ, యువకులు, నిరుద్యోగులు అందరు కూడా ఈ యొక్క సదా అవకాశాన్ని ఉపయోగించుకొని మీరు జీవన వికృతిలో ఆర్థికంగా ముందడుగు వేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. అంతే గాక ఈ రోజు కేంద్రంలోనూ ప్రధానమంత్రి మోడీ సాకారంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సాకారంతో గ్రామాలు, మండలాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ పాల్గొని గ్రామస్తులకు దిశ నిర్దేశించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరక్షన్‌బాబు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసరావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏనుముల నాగేశ్వరరావు, మార్కాపురం బిజెపి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కృష్ణారావు, గిద్దలూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు గంది సత్యనారాయణ, రాష్ట్ర బిజెపి నాయకులు ఏలూరి రామచంద్రరెడ్డి, ఎర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ, దోర్నాల మండల అధ్యక్షుడు ఎస్ సర్వారెడ్డి, పెద్దారవీడు మండల అధ్యక్షులు బి కోటిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి మల్లారెడ్డి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య, ఎర్రగొండపాలం నియోజకవర్గ కో కన్వీనర్ బందుల నర్సయ్య, సీనియర్ నాయకులు ఏ రామయ్య, బొంత బాదరి, గౌడు ప్రతాపరెడ్డి, నాగాచారి, అశోక్ కుమార్, పుల్లలచెరువు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లిఖార్జున్, ఈ కార్యక్రమంలో ఈ వివిధ రాష్ట్ర మోర్చ నాయకులు, కార్యకర్తలు, బిజెపి అభిమానులు పాల్గొన్నారు.



# 13న అన్నదాతకు అండగా వైసీపీ ధర్నా

## పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 11)
వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సూచనలతో ఈ నెల 13న అన్నదాతకు అండగా వైసీపీ ధర్నా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నగర వైసీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రాంజీ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అన్నదాతలకు చేస్తున్న అన్యాయాలపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలను నిలువునా ముంచిందని వైయస్ఆర్సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలిల్ అహ్మద్ అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న దగా పై ఈనెల 13న వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత అండగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ రైతులకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. ఈరోజు రైతులు పెట్టుబడి సాయం లేక.. ధాన్యానికి మద్దతు ధర అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.13,500 అందించారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయంపై వైసీపీ నగర నియోజకవర్గం నుంచి ఈ నెల 13న అన్నదాతకు అండగా జిల్లా వైఎస్ఆర్సిపి ధర్నా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ను ఆవిష్కరించామని తెలిపారు. ఈనెల 13 న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు అన్నదాతలకు అండగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, కరీముల్లా, జయలక్ష్మి, వైసిపి నాయకులు హంజా హుసేని, పెర్నెటి కోటేశ్వరరెడ్డి, మా బాషా, అలీం, సిద్దిక్, శేషసాయి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటగానిని పరామర్శించిన కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజ్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 11)
ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురును కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజ్ మాదిగ బుధవారం పరామర్శించారు.
ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంగా ఉండటం తెలుసుకొని ఆయనను పరామర్శించడం జరిగింది. అనంతరం ఆయన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల పట్ల నిరంతరం ఉద్యమిస్తూ బహుజనులను మేల్కొల్పే దిశగా పయనిస్తున్న ఆయన 100 కాలాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరికీ తన సహాయ, సహకారాలు అందించాలని, నిరంతరమైన ఆయు ఆరోగ్యాలతో పది కాలాలు జాతికి ఉపయోగపడాలని మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక సానుభూతి తెలిపారు.

# ఏపీ రాష్ట ఎంఎస్ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను కలిసిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 11)
జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ బుధవారం ఉదయం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ డీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు కిషోర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీలో వర్ధమాన నూతన రాజకీయ నేతల కోసం రాజకీయ వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనను త్వరలో ముందుకు తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ తగిన గుర్తింపును ఇస్తారని చెప్పారు. పాలనా వ్యవహారాలలో పవన్ కళ్యాణ్ కొంత బిజీగా ఉన్నందువల్ల కొంత జాప్యం జరుగుతుందని , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే గునుకుల కిషోర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ఐఏఎస్, జీఎస్టీ విభాగాల్లో ఆయన చేసిన సేవలను కిషోర్ ప్రశంసించారు. బీఎస్పీ పార్టీలో శివశంకర్ దశాబ్ద కాలంగా చేసిన కృషి, వివక్ష లేని సమాజం కోసం పాటుపడడం మరియు జనసేన పార్టీలో సామాజిక న్యాయం కోసం అతని అంకితభావం, అలాగే ఎంఎస్ఎంఈ చైర్మన్‌గా రావడం అభినందనీయమని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 11)
కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే 86,లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. నేడు 12 మంది లబ్ధిదారులకు రూ.10,77,188 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ జరిగిందన్నారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిది అన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బీద మస్తాన్ రావు టిడిపి పార్టీలోకి రావడం శుభ పరిణామమన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో ఎమ్మెల్యేగా నేను, రాజ్యసభ సభ్యుడుగా బీదా మస్తాన్ రావు కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషించాలన్నారు. గతంలో నిలిచిన అన్నీ పనులు పూర్తి చేస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడించారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో రోడ్ సేఫ్టీ ర్యాలీ







(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, డిశంబర్ 11)
స్థానిక సింగరాయకొండ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు బుధవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా రోడ్ సేఫ్టీ గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర విచ్చేసి రోడ్ సేఫ్టీ గురించి వివరించారు. ఈ రోజుల్లో మైనర్ విద్యార్థులు వెహికల్ నడుపుతున్నారు అలా నడపటం నేరమని మేజర్ అయిన తర్వాత లైసెన్స్ తీసుకొని వెహికల్ నడపాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, తగు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ గురించి విద్యార్థులు తెలుసుకొని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్ శ్రీనివాసరావు, ఏవో మధుబాబు, పిఈటి వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాల ధారణ స్వాములకు అన్నదానం నిర్వహించిన ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 11)
టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, రేణుకల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి రమణయ్య దంపతులు, ఆకుపాటి కిషోర్ దంపతులు, ఆకుపాటి నోహిత్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ దొడ్డ నరహరి సతీమణి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వల్లూరమ్మ అమ్మవారి సేవలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 11)
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వల్లూరమ్మ అమ్మవారి సేవలో టీడీపీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రసూల్, రామూర్తి, తదితర మిత్రులు పాల్గొన్నారు.

# 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే
# రైతు ధర్నాను విజయవంతం చేయండి

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి పోస్టర్ ఆవిష్కరణ
## కందుకూరు వైఎస్ఆర్సిపి నేతల పిలుపు




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 11)**

రాష్ట్రంలో రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పేరుతో రూపొందించిన పోస్టర్ ను కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్, జేసిఎస్ కోఆర్డినేటర్ వెలిచెర్ల ధనకోటి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న, వైయస్సార్సీపి నాయకులు వాకా శ్రీనివాసులురెడ్డి, గోగినేని రామాంజనేయులు, షేక్ రహీం, షేక్ అబ్దుల్ కలాం, గుత్తికంటి యోగేశ్వరరావు, జంగిలి ఇస్రాయేలు, శ్రీరామ కుమారస్వామి, తలారి ప్రసన్న కుమారి, దేవరకొండ ఆదిలక్ష్మి, గుడిమెట్ల ప్రసన్నకుమార్, తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రైతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళు ్ళ చేసే విధంగా, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉంది. ఈ ఏడాది అకాల వర్షాలు,వాయగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దిక్కుతోచక తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధర అయినా 75 కేజీలకు రూ.1725 రూపాయల ధర ఎక్కడా ఇవ్వడం లేదు.తేమ శాతం ఉందని రూ.1300 కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే పరిస్థితి లేదు, రోడ్ల మీద ఆర పోసుకుంటున్నారు. మళ్ళీ వాయుగుండం అనే వార్తలతో రైతులు భయంతో ఎంతో కొంతకు ధాన్యం అమ్ముకుంటున్నారు. అందుకే ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. కనీసం పదిశాతం కూడా ధాన్యం కొనుగోళ్ళు చేయడం లేదు.రైతులను ఆదుకోవడం లేదు. దీనికి నిరసనగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించబోతున్నాం. చంద్రబాబు రైతు వ్యతిరేకి.గతంలో రైతురుణమాఫీ చేస్తానని నమ్మించి అధికారలోకి వచ్చాడు. తరువాత రుణ మాఫీ చేయలేదు. వైసిపి ప్రభుత్వం రూ.13,500 రైతుభరోసా ఇస్తే, దానిని అన్నదాత సుఖీభవ పేరుతో 20,000 ఇస్తానని నమ్మించి మళ్ళీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ హామీని అసలు నెరవేరుస్తారో లేదో తెలియడం లేదు. ఇన్ పుట్ సబ్సిడీ లేదు, ఈ క్రాప్ అసలే లేదు.

ఈ పరిస్థితిలో రైతుకు అండగా వైయస్ఆర్ సిపి నిలబడుతోంది అని అన్నారు. 13వ తారీకున జరిగే జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

# భీమవరం రెవెన్యూ సదస్సులో 32 అర్జీలు స్వీకరణ
## మండల తహసీల్దార్ వి లావణ్య



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 11)**

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మండల తహసిల్దార్ వి. లావణ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులులో రైతులు ప్రజా ప్రతినిధుల నుండి పలు రెవెన్యూ సమస్యలపై రైతుల పొలాలు రిజిస్ట్రేషన్ కాకపోయినా, పట్టాదారు పాస్ పుస్తకాల్లో పేర్లు సరిచేసుకోవాలన్న, సర్వే నంబర్లు తప్పు ఉన్న, పొలాలు హద్దుల సర్వే గురించి మొత్తం 32 అర్జీలను రైతుల నుండి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ సమస్యల గురించి పై స్థాయి రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి సానుకూలంగా సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఫీసర్ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ ఖాదర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, వీఆర్వోలు పేరయ్య, శిల్ప, గ్రామ టిడిపి నాయకులు చలపతి, జె. రవి, వెంకటరామరాజు, సిహెచ్ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయం ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలి
## ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, డిశంబర్ 11)**

నాయుడుపేటలోని ఎంపీడీవో కార్యాలయ ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఎంపిడిఓ కె సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్, సిబ్బంది తో కలసి కార్యాలయం ఒక ద్వారం వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయం ముఖ ద్వారం వద్ద భారీ గుంతలు ఏర్పడి, వర్షపు నీటితో బురదమయంగా ఉండడంతో కార్యాలయానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఒక ద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.

# తిరుపతిలో ఎస్పీ ఆఫీసు ముందు జర్నలిస్టుల నిరసన ప్రదర్శన



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 11)**

జర్నలిస్టులపై మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తూ తెలుగు రాష్ట్రాల్లో వరుస నిరసనలు జరుగుతున్నాయి. తిరుపతిలో ఎస్పీ ఆఫీసు ముందు నిరసనకు దిగారు.జర్నలిస్టులతో మోహన్ బాబు అరాచకానికి ఇది పరాకాష్ట అంటున్నారు.టీవీ9 ప్రతినిధి పై దాడి చేసినందుకు మోహన్ బాబు వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ నిరసన చేస్తున్నారు. డౌన్ డౌన్ మోహన్ బాబు అంటూ నినాదాలు చేస్తున్నారు. రాజ్యసభకు మెంబర్గా పని చేసిన వ్యక్తి పార్లమెంట్ వ్యక్తి అయినా మోహన్బాబు ఆ స్థాయిలో విచక్షణ రహితంగా ఒక ప్రముఖ ఛానల్ పైన ఆ స్థాయిలో అతని లోగో పట్టుకొని అత్యధిక దారుణంగా చేపట్టినటివంటి దాడి చేయడాన్ని జర్నలిస్టులు ఖండిస్తున్నారు. బుధవారం టీవీ 9 ప్రతినిధి పై మోహన్ బాబు చేసిన దాడిని మేము ఖండిస్తున్నాము మోహన్ బాబు విచక్షణ రహిత దాడిని మేము ఖండిస్తున్నాము. వారి యొక్క కుటుంబ సమస్యలను చక్కదిద్దుకోక వాటిని ఎలా చక్కదించాలో తెలియక నీ కోపాన్ని ఆవేశాన్ని మీడియా వారిపై చూపించడం ఇది కరెక్ట్ కాదు. మాకు న్యాయం జరగకపోతే నీ యొక్క కాలే ముట్టడించి పిన్ని రోడ్డుకి నుంచి క్షమాపణ చెబుతామన్నారు.



# శనగ, మిరప పంటలను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, డిశంబర్ 11)**

మండలంలోని తిప్పాయపాలెం, చింతకుంట గ్రామాల్లో బుధువారం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. తిప్పాయపాలెం గ్రామంలో మిరప, శనగ పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. మిరపలో లద్దెపురుగును గమనించి దాని నివారణకు ఒక ఎకరానికి ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని తెలిపారు. అలానే తిప్పాయపాలెం గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేసి రబీ సీజన్ యందు పంటలు సాగుచేసిన రైతులు రైతుసేవాకేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి ఈ- పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. అలానే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా శనగ రూ.368, మిముములు రూ.103, మొక్కజొన్న రూ.105, ఎండు మిరప రూ.525, జొన్న రూ.60 లు ఎకరానికి రైతులు డిసెంబర్ 15 వ తారీకు లోపల వరి రూ.215, డిసెంబర్ 31 లోపల మీ సేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని బీమా చెల్లిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, చింతకుంట గ్రామాల రైతుసేవాకేంద్రం సిబ్బంది శివ శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బిసి సమన్వయ కమిటీ సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)**

ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ సమావేశం స్థానిక మంచి పుస్తక కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ గుంటూరు మస్తాన్రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరణికోట లక్ష్మీనారాయణ, ఏపీ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ షేక్ అజీజ్, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ గౌరవ సలహాదారులు చవలి సుధాకర్, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ తన్నీరు శివప్రసాద్ , బీసీ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, డి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 20న ఒంగోలు నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ ఎన్నిక, ఒంగోలు పట్టణ బీసీ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకొని, ఈ నెలఖరు నాటికి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల బీసీ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకుని జిల్లాలో బీసీ కుల గణన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన ఇమ్మడి కాశీనాథ్





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, డిశంబర్ 11)**

మార్కాపురం పట్టణం నందు పలు కార్యక్రమాలకు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, శివ సింగ్, రమణ, జిల్లా ప్రోగామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయులు పూరికే కారు కదా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)

ఎవరో వస్తారని... ఏదో చేస్తారని అనుకోకుండా నేను సైతం అంటూ పాఠశాల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను స్వయంగా జెడ్పీ ఉన్నత పాఠశాల (సౌత్) ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తీసివేశారు. నిత్యం దాదాపు 500 మంది విద్యార్థులు, పక్కనే తహసీల్దార్ కార్యాలయం, రిజిస్ట్రార్ కార్యాలయం వందల మంది రాకపోకలు సాగించే ప్రాంతం. ఆ ప్రాంతంలో చుట్టుపక్కల వాళ్లు చెత్త అంతా అక్కడే వేసే పరిస్థితి. కాని పద్మావతి హెచ్ఎం అయినప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇక్కడ చెత్త వేయకుండా చూడటం చేస్తూనే ఉన్నారు. బుధవారం ప్రత్యేకంగా ఆమెన తన చేతులతో స్వయంగా పిచ్చి మొక్కలను ఏరి వేస్తుండడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ దారిలో వెళు తుండగా కంటపడిన అరుదైన చిత్రాన్ని క్లిక్ మనిపించిన షణ్ముఖ వెలుగు న్యూస్ ప్రతినిధి. మరి ఉత్తమ ఉపాధ్యాయులు పూరికే కారు.

## స్పీడ్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయాలి





(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 11)

కంభం పట్టణం కందులాపురం సెంటర్ నిత్యం ప్రయాణికులతో, పాదచారులతో, వాహనాలతో రద్దీగా ఉండే ప్రదేశం. సమీపంలోనే ఫ్లై ఓవర్ ఉండగా కనీసం అక్కడ స్పీడ్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. కందలాపురం సెంటర్ కి ఫ్లై ఓవర్ దగ్గరగా ఉండటం వలన దానిమీద నుంచి వాహనాలు అతి వేగంగా వస్తూ ఎంతో మందిని బలి తీసుకున్నారని అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని అయినా కూడా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫ్లై ఓవర్ దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డు అలాగే స్పీడ్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, అలాగే ఎలాంటి ప్రాణ ఇష్టం ఇరగకుండా చూడాలన్నారు. అంతే కాకుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా వస్తూపోతూ ఉంటారని అనేకసార్లు సంబంధిత అధికారులను విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆర్మీ జవాన్ వెంకట సుబ్బయ్య మృతి బాధాకరం

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి శిద్దా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)

జమ్మూలో ల్యాండ్ మైన్ పేలి ప్రకాశం జిల్లా రావిపాడుకు చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య ప్రాణాలు కోల్పోయారు. తనను తాను త్యాగం చేసుకుని తోటి జవానులను కాపాడిన తీరు స్ఫూర్తిదాయకమని, సుబ్బయ్య పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోందని మాజీ మంత్రి శిద్దా అన్నారు. సుబ్బయ్య కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. సుబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

# మద్దలకట్ట, స్థానికవరంలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 11)




మండలం లోని మద్దలకట్ట, స్థానికవరం రైతు సేవా కేంద్రాల, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన గురించి రైతులకి వివరంగా చెప్పారు. ప్రధానమంత్రి ఫసల భీమ యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం. వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం. ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులే అని తెలిపారు. ఈ పథకం ఆఖరి తేదీ డిసెంబర్ 15న ముగుస్తుంది. అదే విధంగా మిరప, శనగ పంటలను సందర్శించి మిరపలో ఎక్కువగా పూత పురుగు (మిడ్జ్ ఈగ), కాయ తొలిచు పురుగులను గమనించడం జరిగింది.

**పూత పురుగు (మీడ్జి ఈగ):** ఈ పురుగు ఆశించిన మొక్కలు కాయలు ముడుచుకొని పోయి పూర్తిగా అభివృద్ధి చెందకుండా వంకరగా మారుతాయి. తల్లి పురుగు దోమ వలే ఉండి పసుపు గోధుమ రంగులో ఉంటాయి. ఈ పురుగు నివారణకు వేప నూనె 15,00పీపీఎం, 3 ఎంఎల్ లేక ఫ్రిప్రోనిల్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాయ తోలుచు పురుగులు:**

ఈ పురుగు నివారణకు బంతి, ఆముదం మొక్కలను ఎర్ర పంటగా వేయాలి . లద్దె పురుగు నివారణకు ఐదు కిలోల తవుడు, 500 గ్రాముల కర్బరిల్, 500 గ్రాముల బెల్లంతో తగినంత నీటిని కలిపి చిన్న చిన్న ఉండలు చేసి చేలల్లో సమానంగా చలితే నెలలలో దాగివున్న పురుగు రాత్రులందు బయటకు వచ్చి తినటం వలన చనిపోతాయి. స్పైనోసాడ్ 0.25 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చని చెప్పారు. శనగ పంటలో పచ్చ రబ్బరు పురుగు, మెరుపులు తెగుళ్లు గమనించడం జరిగింది.

**పచ్చ రబ్బరు పురుగు :** ఈ పురుగు పచ్చ హరితాన్ని గీకితిని నష్టము కలుగ చేస్తుంది. పైరు తొలిదశలో ఎక్కువ ఆశించి నష్టపడుతుంది అని తెలిపారు. ఇప్పుడు కొన్నిసార్లు నాకు ఇండాక్సి కార్బ్ 1 ఎంఎల్ లేక రైనాక్సిపైర్ 0.2ఎంఎల్ ఇంటికి కలిపి పిచికారి చేయాలి.

**వేరుకుళ్ళు తెగుళ్లు :** ఇతికులు నీటి ఎద్దడి పరిస్థితిలో మరి ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడే ఈ తెగులు ఎక్కువ ఆశిస్తుంది. పూత మరియు కాయ దశలో ఎక్కువ కనిపిస్తుంది. ఈ తెగులు ఆశించిన వేర్లు నల్లగా మారి పూర్తిగా కుళ్ళిపోతాయి, తల్లి వేర్లు తేలికగా ఊడిపోతుంది.

ఈ తెగులు నివారణకు పంట మార్పిడి పాటించడం లేకపోతే సకాలంలో వెతుక్కోవడం వల్ల పంటి చివరి దశలో నీటి ఎద్దడికి , అధిక ఉష్ణోగ్రతకు గురికాకుండా చూసుకోవడం వల్ల తెగులు తీవ్రతం తగ్గించవచ్చు. ఈ తెగులు నివారణకు 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి, 10 కిలో ల వేపకండి, 90 కిలోల పశువుల ఎరువులో కలిపి 10-15 రోజుల వృద్ధిచేసి ఎక్కడ పొలంలో చదువుకోవాలని సూచించారు.

## ఏలూరు, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 11)

మండలంలోని ఏలూరు, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కంది పంటని పరిశీలించారు. ఈ పంటలో మారుకా మచ్చల పురుగుని గమనించడం జరిగింది. ఈ పురుగు లార్వాలు ఆకు, పూత , కాయలను గుచ్ఛంగా మార్చి లోపల గూడు చేసి పెరుగుతాయి. లార్వా పువ్వు పిందె కాయలోనికి వెళ్లి వాటిని డొల్ల చేస్తుంది. కాయలను తొలిచిన రంధ్రం వద్ద దీన్ని రెట్టలు ఉండును ఈ పురుగు ఎక్కువ కాలం గూడు లో ఉండటం లేక కాయలోపల పెరగడం వలన అదుపు చేయడం కష్టమవుతుందని తెలిపారు. ఈ పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును. పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పైరు కల్లదసకు రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంట వేసిన 30 రోజుల నుండి ప్రతి పది రోజులకు ఒకసారి 5% వేప గింజల కషాయం లేదా వేప నూనె 5ఎంఐ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరి ఫైరిఫాస్ 500ఎంఎల్ లేదా నోవల్యూరాన్ 200 ఎంఎల్ లేదా ఫ్లూ బెండమైడ్ 20%డబ్ల్యూజీ 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.





## విద్యుత్ స్తంభాలు మార్చే పనులు పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 11)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ వై.యస్.ఆర్. నగర్ లో ప్రధాన రహదారి విస్తరణ పనులతో పాటు విద్యుత్ స్తంభాలు మార్చే పనులను పరిశీలించారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. వై.యస్.ఆర్. నగర్ ను తమ శక్తివంచన లేకుండా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం. గతంలో వైయస్సార్ నగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి, రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్చే పనులను పూర్తి చేసి, రోడ్డును ప్రజలకు అతి త్వరలో అందిస్తామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నానాటికి విస్తరిస్తున్న ప్రాంతం, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషితో, నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడుపుతామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు, జమిర్, విఘ్నేశ్వరావు, అజయ్, కాజా, విజయ్ రెడ్డి, రాజేష్, లక్ష్మణ్, ఢిల్లీ బాబు, మనోహర్, జగదీష్, వెంకటేష్, విజయమ్మ, వెంకట లక్ష్మీ, ఆరిఫా, ఝాన్సీ, బీ.జే.పీ. నాయకులు వెంకట రమణయ్య, జనసేన కృష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ప్రధాన మంత్రి మత్య సంపద యోజన పథకం అమలు, నిధులు, పనులు,అవగాహన పెంపుదల వివరాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంరక్షణ, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో మత్య శాఖ, మత్య మంత్రిత్వ శాఖ, పశుపోష, పాడిపరిశ్రమ శాఖ , కేంద్ర ప్రభుత్వం కలసి ప్రధాన మంత్రి మత్య సంపద యోజన పథకాన్ని అమలు చేయుచున్నాయని, 2020-21 నుండి 2024-25 వరకు మత్య ,చేపల పెంపకం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ నుండి రూ. 2,398.72 కోట్లకు వచ్చిన ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయని, అందులో కేంద్ర వాటా రూ. 559.10 కోట్లని తెలిపారు. చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు, చెరువులు, లార్వాల సేకరణ, శీతల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలు, మేత కేంద్రాలు, మార్కెట్లు, పరీక్ష ప్రయోగశాలలు, యాంత్రీక పడవలు, వలలు, బ్యాంకులు, చేపల ఓడరేవులు, దిబ్బలు, బోనులు, విరామ ఆర్థిక సహాయం, మత్యకారుల సంక్షేమం తదితర విషయాలకు సంబంధించిన కార్యక్రమాలు ఆమోదించబడ్డాయని తెలిపారు. ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 24 రకాల కార్యక్రమాలు అమలుచేయబడ్డాయని తెలిపారు. దేశం మొత్తంలో గత 5 సంవత్సరాలలో ఈ పథకం క్రింద కేంద్ర ఆర్థిక శాఖ రూ.7,162 కోట్లు కేటాయించగా, రూ. 4,671 కోట్లు ఖర్చు చేయబడిందని, ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన రూ.483 కోట్లలో రూ. 328 కోట్లు ఖర్చు చేయబడిందని మరియు ప్రకాశం జిల్లాకు రూ.1,149 కోట్లు కేటాయించగా, రూ. 270 కోట్లు ఖర్చు చేయబడిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 8 జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు తదితర మౌలిక వసతులు ఏర్పాటు పలు దశలలో వుండగా, ప్రకాశంలో ఫిషింగ్ హార్బరుకు స్థలం గుర్తించబడిందని తెలిపారు. ఈ పథకం ప్రఖ్యాతిని ప్రజలకు తెలుపుటకు నూరు శాతం ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ లో శిక్షణ, అవగాహన, సామర్థ్యం పెంపు తదితర కార్యక్రమాలు నిర్వహించబడుచున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## గాయకుడు శరత్ బాబు ఆధ్వర్యంలో 14న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో సినీ అభ్యుదయ, సంగీత విభావరి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 11)

నాదయోగ సాంస్కృతిక సమాఖ్య ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీ రెండవ శనివారం ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగే సంగీత విభావరి పోస్టర్‌ను సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మండవ మురళీకృష్ణ తదితరులు ఆవిష్కరించారు. ఈ సంగీత విభావరిలో హైదరాబాద్ కు చెందిన దాదాపు 30 మంది గాయని గాయకులు పాల్గొని అభ్యుదయ, సినీ గీతాలను ఆలపించబోతున్నారని నిర్వాహకులు ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. నగర మేయర్ గంగాడ సుజాత, హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, డాక్టర్ కమలాసుభాష్, మాంటిసోరి ప్రకాష్ బాబు,డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ జయ శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొనబోతున్నారని ఒక తెలియజేశారు. సంగీత అభిమానులు శనివారం సాయంత్రం జరిగే సంగీత విభావరికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారేళ్ల సుబ్బారావు, మండవ సాయి సుబ్బారావు, ఎన్ఆర్ఐ వేమగుంట జగదీష్ బాబు, పర్వతనేని రామకృష్ణ ప్రసాద్, కల్లం శ్రీధర్‌రెడ్డి, జీవిఎవి రత్నకుమార్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com